
# రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

- ❑ గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం శోచనీయం
- ❑ రాష్ట్రంలో ఎకరంలోపు భూమి ఉన్న రైతులు 24,5700 మంది ఉన్నారు
- ❑ కోతలు లేకుండా రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి
- ❑ నియోజకవర్గానికి 3500 ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ఎవరు చేస్తారు ?
- ❑ గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- ❑ గత ప్రభుత్వ హయాంలో మంజూరై పూర్తికాని ఇళ్ళకు కూడా నిధులు విడుదల చేయాలి
- ❑ వర్చువల్ గా నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
- ❑ సమీక్ష సమావేశంలో హరీష్ రావు కామెంట్స్



**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలి. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరంతా కూలి పనికి వెళ్లే నిరుపేదలు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారు. రాష్ట్రంలో కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు.గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరం. ఒక్క సెంటు భూమి ఉన్నా కూలి కాదు అని చెబుతున్నది. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలిగా గుర్తింపు అనే నిబంధన కూడా సరైనది కాదు. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది. ఈ నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం మార్చి రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి. ఐదు గుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి రైతు భరోసా కింద 1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద 12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వం అని ప్రభుత్వం చెప్పడం శోచనీయం. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది 1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. గుంట, రెండు గుంటలు ఉన్న రైతులు రైతు భరోసా తీసుకోవడం వల్ల రైతు కూలీలకు ఇచ్చే 12,000 నష్టపోతారు కాబట్టి. ఇలాంటి రైతులకు రైతు భరోసా కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులుగా గుర్తించాలి. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే కార్డు కోల్పోతారు. కాబట్టి ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలు ప్రకటించాలి. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసినట్టు ప్రభుత్వం చెప్పింది. కానీ లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలు విడుదల చేయలేదు. సిద్దిపేట జిల్లాలో 68 వేల దరఖాస్తులు వచ్చాయి. డోర్ టు డోర్ సర్వేలో మిగిలిన ఇళ్లను జిల్లా ఇంచార్జ్ మంత్రి ఫైనల్ చేస్తారు అని పత్రికల్లో వార్తలు వచ్చాయి. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసేది. అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలి.గత ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరై అయిన వారు కొంత నిర్మించుకొని ఉన్నారు. ఇలాంటి ఇళ్లను పూర్తి చేసుకోడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరుతున్నాం. అందరూ పేదవారే కాబట్టి వెంటనే నిధులు విడుదల చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలి.

# తుపాకుల అమ్మకానికి యత్నం

**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** బిహార్ నుంచి తుపాకులు తెచ్చి నగర శివారులో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఉత్తర్‌ప్రదేశ్‌వాసిని భువనగిరి ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి .32 ఎంఎం రెండు పిస్టోల్స్, ఒక తపంచా, 10 లైవ్ రౌండ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. ఉత్తర్‌ప్రదేశ్, బల్లియ జిల్లాకు చెందిన హరెకృష్ణ యాదవ్ ఇంటర్ వరకు చదివి, 2019లో తన సోదరుడు మురళితో కలిసి హైదరాబాద్‌కు వచ్చాడు. బీబీనగర్‌లో ఒక కంపెనీలో 2022 వరకు పనిచేసి.. తిరిగి తన స్వస్థలం వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నాడు. అయితే.. వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో తన గ్రామ పరిధికి పక్కనే ఉన్న బిహార్ రాష్ట్రంలో అక్రమంగా తుపాకులు తయారు చేసేవారి వద్ద తక్కువ ధరకు కొని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు అమ్మాలని ప్లాన్ చేశాడు. ఇందులో భాగంగా హరేకృష్ణ వివిధ రకాలైన మూడు ఆయుధాలు బిహార్, భోజపూర్ జిల్లా, బిహియ మండలానికి చెందిన సంపత్ యాదవ్ వద్ద కొనుగోలు చేశాడు. వాటిని హైదరాబాద్ తెచ్చి విక్రయించేందుకు యత్నిస్తుండగా అంబేద్కర్‌నగర్ బస్‌స్టాప్ వద్ద భువనగిరి ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


# నవభూమి హైదరాబాద్

16 జనవరి,2024 గురువారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# ఎంపికలో పారదర్శకత పాటించాలి

- ❑ రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి
- ❑ అర్హులైన లబ్ధిదారులను సమర్ధవంతంగా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- ❑ సి.ఎస్ శాంతి కుమారి





**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలనిఅన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామ పంచాయతీల వారిగా మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్ధిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ను ఆదేశించారు. ఇప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# గుల్మొహర్ పార్కులో పల్లెటూరి వాతావరణం

2

# 16న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కార్యక్రమాల వివరాలు



**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** ఉదయం 8:00 గంటలకు బడంగ్పేట్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు తదితరులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. 10:00 గంటలకు శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మధ్యాహ్నం 1:00 మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

## మొగల్తూరు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న నగరానికి చెందిన కోరని బ్రదర్స్



**మొగల్తూరు 15 జనవరి (నవభూమి):** సంక్రాంతి సంబరాలు అంటే దేశం నలుమూలల్లో ఉన్న ఔత్సాహికులు జల్సారాయుళ్లు ఉభయ గోదావరి జిల్లాలో జరిగే ఉత్సవాల్లో పాల్గొనడానికి ప్రాధాన్యతనిస్తారు. రకరకాల పందెం పోటీలు ఈ వారం రోజులు ఔత్సాహికులను రంజింపచేస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. మిత్రుల పిలుపుమేరకు నగరం నుండి మొగల్తూరు చేరుకున్న గత మూడు రోజులుగా మొగల్తూరు పట్టణంలో ఉన్నారు. ఈ సందర్భంగా కోరని కిరణ్ కుమార్ తన సోదరుడు కోరని మహిపాల్, స్థానిక మిత్రుడు నర్వ భాస్కర్ తో కలసి దిగిన ఫోటో.

## సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, జనవరి 14, నవభూమి ప్రతినిధి-** తన నివాసంలో కుటుంబ సభ్యుల మధ్య సంక్రాంతి సంబరాలు సంక్రాంతి పండుగను సాంప్రదాయం ఉట్టిపడేలా జరుపుకున్న ఎమ్మెల్సీ కవిత హైదరాబాద్ లోని తన నివాసంలో ముగ్గులు వేసిరంగులతో అలంకరించిన ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్సీ కవిత స్వయంగా ముగ్గులు వేసి సంక్రాంతి వేడుకల్లో పాలుపంచుకున్నారు రాష్ట్ర ప్రజలు, రైతాంగం.. పాడిపంటలు, సిరి సంపదలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్న ఎమ్మెల్సీ కవిత ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ కవిత

## సంక్రాంతి సంబరాలు సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్, జనవరి 14, నవభూమి ప్రతినిధి-** మంగళవారం నాడు కలికిరి నందు శ్రీ వారాహి నృత్యాలయ డాన్స్ ఇనిస్ట్యూట్ నందు ఉదయం 10:30 గంటలకు సంక్రాంతి సంబరాలు సాంస్కృతిక కార్యక్రమాలు అభినందన సభ శ్రీ వారాహి నృత్యాలయ అధ్యక్షులు ఏ నాగలక్ష్మి డాన్స్ మాస్టర్ ఆధ్వర్యంలో బాలబాలికులకు బహుమతి ప్రధానం మెడల్స్ సర్టిఫికెట్స్ తల్లిదండ్రులు ఆహ్వానించడం ఈ కార్యక్రమం మార్పు సేవా సంస్థ అధ్యక్షులు దలవాయి గుర్రప్ప నాయుడు ఈ కార్యక్రమంనకు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గురువులకు తల్లిదండ్రులు సన్మానించడం జరిగింది

# గుల్మోహర్ పార్కులో పల్లెటూరి వాతావరణం

- జాతీయస్థాయి అవార్డు రావడం అభినందనీయం
- కుటుంబ సభ్యులతో సందర్శించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 15:** సంక్రాంతి పర్వదినం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహర్ పార్కును కుటుంబ సభ్యులతో కలిసి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సేద తీరడం సంతోషంగా ఉందన్నారు. కాలనీ పార్కును పిల్లలు ఆడుకోవడానికి అనువుగా తీర్చిద్దిద్దారని, పార్కులో కుందేళ్లు, బాతులు, కోళ్లు పలు రకాల పక్షులను పెంచడం అభినందనీయమని అన్నారు. అన్ని రకాల మొక్కలు ఒకే ప్రాంతంలో ఉండి ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండటం గొప్ప విషయమని పేర్కొన్నారు. గుల్మోహర్ పార్క్ కాలనీకి జాతీయ స్థాయిలో అవార్డు రావడం గర్వకారణమని, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేసిన కాలనీ అసోసియేషన్ ప్రతినిధులను, కాలనీవాసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. పచ్చదనాన్ని పెంపొందించి అనేక రకాల పక్షులతో అలరిస్తూ పార్కులో పల్లెటూరి వాతావరణం కల్పించి ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గుల్మోహర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, పలువురు నాయకులు పాల్గొన్నారు

# శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత పతంగుల పంపిణీ

- హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలవారికి తెలియజేయాలన్న ఉద్దేశంతో కార్యక్రమాల నిర్వహణ
- మరుగున పడిపోతున్న సాంప్రదాయాల్ని గుర్తు చేయాలి








**కూకట్పల్లి, జనవరి 15, నవభూమి ప్రతినిధి:** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రఘురాం సౌజన్యంతో ఉచితముగా 300 మంది చిన్నారులకు 500 పతంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ..రెండు తెలుగు రాష్ట్రాలలో మన తెలుగువారు కన్నులు పండుగగా జరుపుకునే ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలవారికి తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మరుగున పడిపోతున్న సాంప్రదాయాల్ని గుర్తు చేసుకుంటూ ఈ రోజున చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా మహిళలకు ముగ్గుల పోటీలను కూడా పెట్టటం జరిగిందన్నారు. చిన్న పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు, ప్రతి పండుగ యొక్క విశిష్టతను వారికి తెలియజేయాలని కోరారు. వారానికి ఒక్కరోజైనా పిల్లలను గుడికి వెళ్లే అలవాటు చేయాలనీ సూచించారు. ఆయా పండుగల తో పాటు విశిష్ట నాయకుల పర్వదినాలను పలువురి దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలను శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో కొల్లా శంకర్, జాలారి శివ నారాయణ రావు, యంపరాల సాంబశివరావు, అయినంపూడి శివ సత్యనారాయణ, మోర్ల రామకృష్ణ, ముప్పాళ్ళ సాంబశివరావు, యలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, చుంచు వెంకటేశ్వరరావు, రవీందర్ రెడ్డి, వెంకటరామయ్య, చందు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నేటి నుండి మూడు రోజులపాటు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

- పెరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్

**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** సంక్రాంతి పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న కైట్ స్వీట్ ఫెస్టివల్ ప్రారంభించిన మంత్రులు పర్యాటక, సాంస్కృత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...
హాజరైన టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ స్మిత సబర్వాల్, రోడ్లు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రంగారెడ్డి, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సుధీర్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక శాఖ సారధి వెన్నెల గద్దర్,తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు. పాల్గొన్న 19 దేశాల నుండి 57 మంది ఇంటర్నేషనల్ కైట్ ఫ్లయర్స్, 22 రాష్ట్రాల నుండి 58 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్. దేశ విదేశాలనుండి 1350 రకాల వివిధ పిండి వంటకాల స్టాల్స్ ఏర్పాటు. ఆకట్టుకున్న చేనేత స్టాల్స్. ఆకట్టుకున్న వివిధ కళారూపాలతో కళాకారుల ప్రదర్శనలు. అలరించిన పేరిని, శివతాండవం, భరతనాట్యం, కూచిపూడి, డప్పు డోలు వాయిద్యాలతో ఆదివాసీ నృత్యాలు.

## ఎంపీ వద్దిరాజు శబరిమలై సందర్శన

**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లుతో కలిసి శబరిమలైలోని అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు.ఎంపీ రవిచంద్ర, వెంకటేశ్వర్లు మంగళవారం కేరళ శబరిమలైలో కొలువైన అయ్యప్పస్వామితో పాటు మకరజ్యోతిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర,ఆయన సోదరుడు వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రం, ప్రజలందరూ పాడి పంటలతో సుభిక్షంగా వర్థిల్లాల్లి అని అయ్యప్పస్వామిని వేడుకున్నారు.మకర సంక్రాంతి సందర్భంగా లక్షలాది భక్తులు శబరిమలై తరలివచ్చి స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్పస్వామిని, మకరజ్యోతిని దర్శించుకున్నారు

## గాయపడిన ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు - హాస్పిటల్ చికిత్స







**హైదరాబాద్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** లంగర్ హౌస్ పోలీసులు ప్రధాన రహదారి ఫ్లైఓవర్ పై ఉన్న చైనీస్ మాంజాను తొలగించారు, లంగర్ హౌస్ కు చెందిన ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, దీనితో పోలీసులు రోడ్లు ఫ్లైఓవర్ దగ్గర పడి ఉన్న చైనా మాంజాను గుర్తించారు. ఎస్. రాజు ఎస్ఐ దీపిక ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు

## ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలసిన కోరని కిరణ్ కుమార్ మిత్ర బృందం

### కార్మికశాఖ మంత్రిని శాలువాతో సత్కరించిన నగర వాసులు

**మొగల్తూరు 15 జనవరి (నవభూమి):** ఆంధ్ర మిత్రుల ఆహ్వానం మేరకు సంక్రాంతి పండుగ ఉత్సవాలలో పాల్గొనేందుకు నగరం నుండి కోరని కిరణ్ కుమార్ మిత్ర బృందం పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు చేరుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కోరన్ కిరణ్ కుమార్ మిత్ర బృందం ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.మూడు రోజుల సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు దేశం నలుమూలలో నుండి ఔత్సాహికులు ఉభయగోదావరి జిల్లాలో జరిగే సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం పరిపాటి. దీనిలో భాగంగా తెలంగాణ హైదరాబాద్ నగరం నుండి వేలల్లో పర్యాటకులు చేరుకోవడం ప్రతి ఏటా జరిగేది. ఆంధ్ర మిత్రులు ఆహ్వానం మేరకు మొగల్తూరు చేరుకున్న కోరని కిరణ్ కుమార్ స్నేహితుల బృందం. గత మూడు రోజులుగా ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలలో పాలుపంచుకున్నారు. ఈ సమావేశంలో కోరని మహిపాల్, నర్వ భాస్కర్, రాజశేఖర్, జక్కంశెట్టి ప్రసాద్, నిరుడు సర్వేష్ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను కలసిన బృందంలో ఉన్నారు



# పైసలకు అమ్ముడుబోయాడు

■ **జగిత్యాల ఎమ్మెల్యేపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**









**హైదరాబాద్, జనవరి 15, నవభూమి. ప్రతినిధి-** పైసలకు అమ్ముడుపోయిన బ్రోకర్ ,దొంగ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కూమార్ కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నా పైన దాడి చేశాడు. ఎమ్మెల్యే సంజయ్ పైన నేను దాడి చేసినట్లు కోన్ని మీడియా ఛానెల్స్ ప్రచారం చేసి, వార్తలు రాశారు. కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో వాస్తవాలను చూపించేందుకు ఈరోజు మీడియా సమావేశం ఏర్పాటు చేశాను. మా నియోజకవర్గంలో రైతు రుణమాఫీ జరగలేదని సమీక్ష సమావేశంలో ప్రశ్నించాను... ప్రశ్నిస్తుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాపైన రన్నింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ లేకపోతే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వార్డ్ మెంబర్ కూడ గెలవలేడు. కేసీఆర్ దయతోనే సంజయ్ కూమార్ ఎమ్మెల్యేగా గెలిచా డు. నన్ను డిస్ క్వాలిఫై చేయాలని స్పీకర్ కు ఫిర్యాదు చేశాడు. హుజురాబాద్ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొని గెలిపించారు. నన్ను డిస్ క్వాలిఫై చేయడానికి నేను నామినేటెడ్ పోస్టులో లేను. ఆనాడు మంత్రిగా ఉన్నటువంటి డీకే అరుణ పైన రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు. అలా మాట్లాడిన రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ కేసు పెట్టలేదు. మా పార్టీ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కూమార్ ను దొంగ అంటే నాపైన కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పైన అమలు కోసం నేను ప్రశ్నిస్తుంటే నాపైన రేవంత్ రెడ్డి 28 కేసులు పెట్టాడు. ల కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల పైన నేను ప్రశ్నిస్తుంటే నాపైన పీడీ యాక్ట్ పెట్టారు. రేవంత్ రెడ్డి లిచీఫ్ మినిస్టర్లి కాదు, లిచుమ్మా మినిస్టర్ . క్రిమినల్ కేసులో రేవంత్ రెడ్డి నంబర్ 1. లిబ్లాక్ మెయిలర్లి , ఛీటర్ , బ్రోకర్ , లిఓటుకు నోటులి కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. భువనగిరిలో మా పార్టీ కార్యాలయం పైన దాడి చేసి, కేసీఆర్ ఫొటోను నేలకేసి కొట్టేందుకు ఎన్ని గుండెలు రా....మీకు రేవంత్ రెడ్డి. కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదేనా. కేసీఆర్ ఫోటోను నేలకేసి కొడుతుంటే ప్రజల గుండెల్లో బుల్లెట్ గుచ్చుకుంది. మా పైన దాడులు చేస్తే మేము ప్రతిదాడులు చేస్తాం -

## జర్నలిస్టు, రాజకీయ విశ్లేషకులు

# గోశాల ప్రసాద్ మృతిపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధిరాజకీయ విశ్లేషకులు గోశాల ప్రసాద్ మృతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా ప్రసాద్ ఎంతో పేరు తెచ్చుకున్నారని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనపై ధైర్యంగా గళమెత్తి అన్ని వర్గాల మన్ననలు పొందారని అన్నారు. రాజకీయ పరిణామాలపై టీవీ చర్చల్లో లోతైన విశ్లేషణతో ప్రజాపక్షాన పనిచేశారని, తనదైన ముద్ర వేశారని చంద్రబాబు అన్నారు. నిత్యం తన విశ్లేషణలతో, రాతలతో సమాజ హితం కోసం పనిచేసిన ప్రసాద్ మృతి తనకు తీవ్ర విచారం కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన సిఎం...వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గోశాల ప్రసాద్ గురించి ..

నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టుగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు గోశాల ప్రసాద్ గా సుపరిచుతులైన ఆయన పూర్తి పేరు గోశాల వెంకట సోమేశ్వర దైవ ప్రసాద్ . ఆయన వయస్సు 64 ఏళ్లు . ఆయనకు భార్య ఒక కుమారుడు ఉన్నారు. స్వస్థలం కాకినాడ. ఇండియన్ ఎక్స్ ప్రెస్ గ్రూపు ఆంధ్రప్రభలో వివిధహెూదాల్లో పలు జిల్లాల్లో జర్నలిస్టుగా పనిచేసారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికార పత్రిక ఆంధ్రప్రదేశ్ పత్రికలో అసోసియేట్ ఎడిటర్ గా పనిచేశారు.

కొంత కాలం సొంత పత్రిక మిర్రర్ టుడే నిర్వహించారు.

గతంలో 2010-14 లో మంత్రి ఆనం దగ్గర మరియు 2014-16 సంవత్సరాల లో వైద్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస రావు వద్ద కొంత కాలం పిఆర్ ఓ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ ఆధ్వర్యంలోని ఆరాధన పత్రిక కు ఎడిటర్ గా ఉన్నారు. అనేక మంది సీనియర్ రాజకీయ నాయకులకు, ఉన్నతాధికారులకు సుపరిచతులై, వారి తలలో నాలుకగా ఉండేవారు. కొన్ని సంవత్సరాలుగా ఎబిఎన్ , టీవీ 5 చానల్స్ లో సాయంత్రం పూట ప్రసారమయ్యే చర్చా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకుని ప్రజలందరి మదిలో గోశాల ప్రసాద్ గా నిలిచిపోయారు.

# సంక్రాంతి సందర్భంగా గ్రామంలో క్రీడలు

- **క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందచేసిన**
- **శ్రీ ప్రహర్ష దేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిన్న మల్లయ్య**





**చిన్నంబావి జనవరి 15 నవభూమి ప్రతినిధి-** చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో శ్రీ ప్రహర్ష దేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గ్రామంలో క్రీడలు ముగ్గుల పోటీలు, బ్యాట్మెంటన్, క్రికెట్ నిర్వహించడం జరిగింది. క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్నంబావి మండల బిజెపి అధ్యక్షులు జగ్గారెడ్డి మాట్లాడుతూ... క్రీడలు స్నేహపూర్వకంగా ఉండాలని, గెలుపోటములు సహజమని, మానసిక ఉల్లాసానికి, యువతలో ఉన్న ప్రతిభ ను వెలికితీయడానికి క్రీడలు అవసరమని ఆయన అన్నారు.

అనంతరం పై క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ప్రథమ, ద్వితీయ బహుమతులు సీల్డు నగదు బహుమతి అందజేయడం జరిగింది. శ్రీ ప్రహర్ష దేవి చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సేవ కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య, సాయి ప్రణీత్ గౌడ్, శ్రీధర్ రెడ్డి,క్రాంతికుమార్, సుదర్శన్,దర్వస్,నాయుడు,ఉమేష్, అకుల వెంకటేష్, లక్ష్మీనారాయణ, తడకల శ్రీను, శివ యాదవ్, డ్రైవర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కృష్ణయ్య, మంద కృష్ణ మాదిగలను కలసిన అంజన్న





**కూకట్‌పల్లి, జనవరి 15, (నవభూమి ప్రతినిధి) :** సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని బీసీ హక్కుల పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్యను, మాదిగల ఆశాజ్యోతి పోరాట ధీరుడు మందకృష్ణ మాదిగ లను ఓయూ జేఏసీ నాయకులు, రచయిత, గాయకులు దరువు అంజన్న మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమకాలీన రాజకీయాలపై ముగ్గురూ చర్చించారు. ఇటీవలి హక్కుల కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఉద్యమానికి తన మద్దతును దరువు అంజన్న తెలియజేశారు. బీసీ హక్కుల కోసం పోరాడే యోధుడు కృష్ణయ్య, మాదిగల ఆశాజ్యోతి, పోరాట ధీరుడు మందకృష్ణ మాదిగ ఇద్దరు ఉద్యమ నేతలను యాదృచ్ఛికంగా కలవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

## ఆర్ క్రిష్ణయ్య, మందకృష్ణ మాదిగను కలిసిన దరువు అంజన్న



**నవభూమి/ కుత్బుల్లాపూర్-** బీసీ హక్కుల పోరాట యోధుడు ఆర్ కృష్ణ మాదిగల ఆశాజ్యోతి పోరాట ధీరుడు మందకృష్ణ మాదిగఇద్దరినీ ఒకే చోట కలిసిన ఉద్యమం కారుడు, దరువు అంజన్న ,

## పైపు లైను లీకేజై ఆరునెలలు మరమ్మతుకు ఎన్నాళ్లు

### వృధాగా పోతున్నా మంచినీరు- పట్టించుకోని అధికారులు

**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గాగిల్లాపూర్ లో మంచినీటి పైపులైను లీకేజీ రోడ్డు మీద వరదలాపారుతున్నా మంచీ నీరు దీంతో రోడ్డు అంతా బురద మాయంగా మారడంతో నడవడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.ఆరునెలలుగా పైపులైను లీకేజై మంచినీరు రోడ్లు మీద వుదాగా పోతుందని, పైపులైను మరమ్మత్ చేసి, మంచినీరు వుదాగా పోకుండా చూడాలనీ కమీషనర్,ఏటికి ఎన్నిసార్లు చెప్పినా పుట్టించు కో వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత గ్రామపంచాయతి సమీపంలో పైపులైను





లీకు కావడంతో నీళ్లు రోడ్డు మీద మారడంతో రోడ్డు బురదమయంగా కావడంతో పోవాలంటే భయమేసిందని గ్రామస్తులు అంటున్నారు. మున్సిపల్ అధికారులు, స్పందించి పైపులైను వెంటనే మర్మమత్ చేపట్టాలని డిమాండ్ చేశారు

## అన్న కూతుర్ని ప్రేమ పెళ్లితో వేధిస్తున్నాడని

# ఇంటిని కాల్చిన అమ్మాయి బాబాయ్

- ప్రాణాపాయ స్థితిలో అబ్బాయి తండ్రి
- కేసు దర్యాప్తు చేస్తున్న అల్వాల్ పోలీసులు

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, జనవరి 15 :** తన అన్న కూతుర్ని ప్రేమ పేరుతో యువకుడు వేధిస్తున్నాడని యువకుని ఇంటిపైన పెట్రోల్ పోసి నిప్పు అంటించిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ గోపాల్ నగర్ లో జరిగింది . స్థానికులు అల్వాల్ పోలీసుల కథనం ప్రకారం గోపాల్ నగర్ లో ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చి నివాసముంటున్న హేమలత, ప్రకాష్ దంపతుల కుమారుడు ప్రదీప్ వారు నివాసముంటున్న ప్రాంతంలోనే నివాసముంటున్న నందకుమార్ కుమార్ కుమార్తె డిగ్రీ చదువుతుంది ఆమెను ప్రదీప్ ప్రేమిస్తున్నానని తనను ప్రేమించాలని పెళ్లి చేసుకుంటానని ఇటీవల వేధిస్తున్నాడు . ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియడంతో అమ్మాయి చిన్న నాన్న బాబాయ్ వివేకనంద కోపానికి గురై మంగళవారం సాయంత్రం నిందితుడు ప్రదీప్ ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులు నివాసముండే ఇంట్లో పెట్రోల్ బోసి కాల్చే ప్రయత్నం చేశారు. ప్రదీప్ తండ్రి అయిన ప్రకాష్ పైన కూడా పెట్రోల్ పోయడంతో మంటలు భరించగా బయటకు వచ్చి అరవడంతో ఇరుగుపొరుగు అతన్ని పోలీసులకు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించారు. అదే క్రమంలో పక్కింట్లో ఉన్న దిలీప్ కుమార్తె నాలుగు సంవత్సరాల అమ్మాయి పైన కూడా పెట్రోల్ పడి గాయాల పాలయింది . గాయాల పాలైన చిన్నారి చాందిని కొంపల్లిలోని వెల్నెస్ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలకు గురైన ప్రకాష్ ని సికింద్రాబాద్ గాంధీ









ఆసుపత్రికి తరలించారు 50 శాతం కాలిన గాయాలకు గురైన ప్రకాష్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు అల్వాల్ ప్రాంతంలో సంక్రాంతి పండగ పూట ఈ సంఘటన సంచలనమైంది . కేసును అల్వాల్ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## రెండు బైకులు ఢీకొని ఓ యువకుడు మృతి

# మరో యువకుడికి తీవ్రగాయాలు..హాస్పిటల్‌కు తరలింపు

- ఆకతాయుల ఆటకట్టించేందుకు పెట్రోలింగ్, బిసి కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** నిన్న రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో ఐడిపిఎల్ సిగ్నల్ దాటిన తర్వాత ,రిజ్జ్ టవర్ ముందు ఉన్నటువంటి యూటర్న్ బైకు యు టర్న్ తీసుకుంటగా, ఎదురుగా వస్తున్నటువ బైకు తగలడంతో బైక్ పై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా,. . మరో యువకుడు అపస్మానాస్థితిలో ఉండటంతో చికిత్స కోసంమల్లారెడ్డి హాస్పిటల్ లో జాయిన్ చేయడం జరిగింది. ఈ విషయంపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతోంది. ఈ యొక్క ఆక్సిడెంట్ లో ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ లేకపోవడం వల్ల తీవ్రస్థాయిలో గాయాలు కావడం జరిగింది. ఒక వ్యక్తి అక్కడక్కడ చనిపోవడం జరిగింది యువకులు బైక్పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేసినట్లయితే వారి యొక్క ప్రాణాల్ని కాపాడుకునే అవకాశం ఉందని అందరూ హెల్మెట్ ధరించి ప్రయాణించాల్సిన





విజ్ఞప్తి చేశారు ఇది ఇలా ఉండగా,జీడిమెట్ల పోలీస్ అక్ పరిధిలో న్యూ లాల్ బహదూర్ శాస్త్రి నగర్ ఎన్ ఎల్ బి నగర్ లో ఆకతాయిల వేధింపులు ఎక్కువవుతున్నాయని కాలనీవాసులు తెలపడంతో ఈరోజు జీడిమెట్ల పోలీస్ సిబ్బంది డిఐ ఎస్ఐ అలాగే కానిస్టేబుల్ అందరితో ఆ ఏరియా మొత్తం ఫుట్ పెట్రోలింగ్ చేయడం జరిగింది. కాంపౌండ్ వాల్ దాటకుండా కొన్ని మెలకువలు తెలియజేయడం జరిగింది. కాలనీవాసులందరికీ సీసీ కెమెరాలు యొక్క ఇంపార్టెన్స్ తెలియజేసి సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా వారిని ప్రోత్సహించడం జరిగింది

## 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లెనిన్ శత వర్ధంతి సభ

**పాల్వంచ టౌన్ జనవరి 15 నవభూమి ప్రతినిధి:** పాల్వంచలో బుధవారం స్థానిక ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టి యు సి ఐ) పట్టణ కార్యాలయంలో ఈ నెల 21వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒకరు అయినటువంటి లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ ల ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మాట్లాడుతూ లెనిన్ 1870 ఏప్రిల్ 22న రష్యా లోని సింబుర్కి అనే చిన్న పట్టణంలో జన్మించారన్నారు. తాను చిన్న నాటినుండే రష్యా చక్రవర్తులు అయిన జార్ ప్రభువుల దురహంకార పాలనలో ప్రజల ఎదుర్కొంటున్న దోపిడీని,కట్టు బానిసత్వ విధానాన్ని వ్యతిరేకించేవారు అని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతకర్తలు అయినా మార్క్స్, ఎంగిల్స్, లెనిన్ రచనలు సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే ఆ మహా నాయకులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని ఆ సిద్ధాంత వెలుగులోనే అడుగులువేసి భారతదేశా విప్లవోద్యమాన్ని విజయవంతం చేయడానికి కార్మిక, కర్షిక వర్గంతోపాటు విద్యార్థి,యువకులు, మేధావులు ఐఖ్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి పూనెం రమేష్, మండల నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు అలాగే టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ జిల్లా నాయకులు వేల్పుల రమేష్, కుంజా భాస్కర్ పాల్గొన్నారు

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి నివాసంలో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు





**కూకట్‌పల్లి, జనవరి 15, (నవభూమి ప్రతినిధి) :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు. స్వగృహము లో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంటిముందు రంగురంగుల ముగ్గులను వేశారు. రంగవల్లుల మధ్య పాలు పొంగించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇరుముడి కార్యక్రమంకు కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ వాసులు ఎం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి రేపు జరగనున్న ఇరుముడి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్,ఇస్మాయిల్, బి శ్రీనివాస్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మౌలేశ్వర రావు,ప్రేమ్ కుమార్, ఇస్మాయిల్, బి శ్రీనివాస్, నరసింహ యాదవ్, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఐడల్ పవర్‌కు సంబంధించిన పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** ఐడల్ పవర్ కు సంబంధించిన పలు అంశాల పై ఈరోజు ఢిల్లీలోని హిమాచల్ సదన్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ తో సమావేశమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



## తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో
# బలమైన వాదనలు వినిపించాలి

- ఐఎస్ఆర్‌డ బ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 15, నవభూమి ప్రతినిధి-** ఢిల్లీ: తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్- (కేడబ్ల్యూడీటీ-) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్‌ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్‌ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌనిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడబ్ల్యూడీటీ- తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు

## నూతన సంవత్సర క్యాలెండర్
# ఆవిష్కరణలో పాల్గొన్న డా. సత్యం శ్రీరంగం





**కూకట్ పల్లి, జనవరి 15, (నవభూమి ప్రతినిధి) :** 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం వారి నివాసంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆవిష్కరించారు. అనంతరం సత్యం శ్రీరంగం ను శాలువాతో సత్కరించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, తూము వేణు, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు జ్యోతి, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు జోజమ్మ, మారుతీ, కృష్ణవేణి, భారతమ్మ, జ్యోతి, బండి సుధ, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఫణి కుమార్, అరుణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, బాలకిషన్, కుమార్ యాదవ్, షేన్ షా, శంకర్ నాయక్, నరేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు కలికోట బాలరాజ్, జిబిన్, పవన్, రంగ స్వామి, సాయి గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కరుణించి కాపాడే దైవం ఆ మణికంఠుడు





**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** సంక్రాంతి పండుగ సందర్భంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ నాగార్జున స్వామి లాలు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ, ధూపం, దీపం, హారతుల కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మెన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరనంటూ వచ్చిన ప్రతి ఒక్కరిని కరుణించి కాపాడే దైవం ఆ మణికంఠుడు అని అన్నారు. ప్రజలు అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్ రెడ్డి, గురు స్వామి వెంకట్ రెడ్డి, మాలధారణ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# తన నివాసంలో నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి

**న్యూదిల్లీ జనవరి 15, నవభూమి ప్రతినిధి-** తన నివాసంలో నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాధ్ దాస్ తదితరులు











## ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి

# రుణమాఫీ డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి ?

- మీరు ఇచ్చిన రుణమాఫీ చెక్కు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు?
- పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను
- రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు
- ఇందులో ఎక్కువ శాతం దళితులు, గిరిజనులు,బీసీలు మాత్రమే ఉన్నారు
- సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశం
- హరీష్ రావు కామెంట్స్

**హైదరాబాద్, జనవరి 13, నవభూమి ప్రతినిధి-** దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా? కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. కూలీల కడుపు కొట్టేందుకు మీకు చేతులు ఎలా వచ్చాయి?

కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు 90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి. మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మంటారా? మీ ప్రగతి భవన్ కి రమ్మంటారా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళు ఇవ్వలేదన్నారు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమ? భోగ భాగ్యాలను అందించే భోగి పండుగ, కొత్త కాంతులను తెచ్చే సంక్రాంతి పండుగ, కనుమ పండుగలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ అడుగడుగునా రైతులను దగా చేస్తున్నది. మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ప్రభుత్వ చేతలు మాత్రం గడప దాటడం లేదు. మహబూబ్ నగర్ జిల్లాలో రైతు విజయోత్సవాలలో 2750 కోట్లు రుణమాఫీ కోసం ముఖ్యమంత్రి విడుదల చేశారు. రెండు నెలల కిందట రైతు రుణమాఫీ కోసం ఇచ్చిన చెక్కు ఇప్పటివరకు ఇంకా సంగారెడ్డి రైతులకు చేరలేదు. ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కుకే దిక్కు లేకపోతే ఎలా? నవంబర్ 30న ముఖ్యమంత్రి చెక్కిస్తే ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ కాలేదు. ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి అయినంక కూడా డమ్మీ చెక్కులు ఇస్తున్నారా రేవంత్ రెడ్డి ? రైతులను ప్రజలను మోసం చేయడమే మీ లక్ష్యం.మీరు ఇచ్చిన చెక్కుకు ఈరోజు వరకు ఎందుకు రైతుల ఎకౌంట్లో డబ్బులు పడలేదు?అందరికీ రుణమాఫీ అని కొందరికి మాత్రమే చేశారు. రెండు లక్షల పైన రుణమున్న రైతులు ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం ఆ పైన ఉన్న అప్పును కట్టారు.ఇంకా వారికి రుణమాఫీ కాలేదు. పంటల బీమా విషయంలో కూడా రైతులను దగా చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని మోసం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఉపాధి హామీ కూలీలను కూడా దగా చేస్తున్నారు. అడుగడుగునా రైతులను మోసం చేస్తూ రైతు వ్యతిరేక ప్రభుత్వమని వారు చెప్పకనే చెప్తున్నారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం. ఎన్నికల్లో రైతులకు అరిచేతిలో వైకుంఠం చూపించి ఎన్నికల తర్వాత మొండి చేయి చూపిస్తున్నాడు రేవంత్ రెడ్డి. సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళుతున్న అన్నదమ్ములకు, అక్క చెల్లెలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. పోయినసారి ఎన్నికల ముందు మీరందరూ ఊర్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. మనమందరం వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళం . మీరు గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు రైతులకు రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాన్ని గ్రహించండి. రుణమాఫీ కానీ రైతుల బాధలు అడిగి తెలుసుకోండి, బోనస్ విషయంలో రైతులను ఎలా మోసం చేశారో అడగండి. రైతు భరోసా ఎగ్గొట్టిండు అన్న విషయాన్ని తెలుసుకోండి. రైతులతో మాట్లాడి చర్చించి ఈ వాస్తవాలను తెలుసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పండుగకు ఊరికి వెళుతున్నవారు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరుతున్నాను. రైతు భరోసా 15000 చేస్తామని చెప్పి మోసం. వ్యవసాయ కూలీలందరికీ 12 వేల రూపాయలు అని చెప్పి మోసం. అన్ని పంటలకు బోనస్ అని చెప్పి మోసం. పంటలకు బీమా అని చెప్పి మోసం. రైతు రుణమాఫీ అందరికీ చేస్తామని మోసం. రైతులందరం కలిస్తే ప్రభుత్వం మెడ వంచి ఈ పథకాలన్నీ అమలు చేసుకోవచ్చు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకు నెలకు ?1000 చొప్పున సంవత్సరానికి 12000 ఇస్తామని చెప్పారు. వ్యవసాయ కూలీలను గుర్తించేది ఎలా? మన రాష్ట్రంలో 50 లక్షల ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒక్క సెంటు భూమి ఉన్న మీరు కూలి కాదు అని చెబుతున్నది. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు నువ్వు పని చేసి ఉంటేనే కూలిగా గుర్తిస్తారు అంట. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరు అని ప్రభుత్వం చెప్తున్నది.రైతు భరోసా పథకం కింద ఒక పంటకు 6000 ఇస్తామన్నారు. ఐదుగుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి 1500 మాత్రమే వస్తాయి. ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద 12000 ఇవ్వం అంటున్నాడు సీఎం.ముఖ్యంగా దళితులు గిరిజనులు.. తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు వస్తాయి. 5 గుంటలో పంట పండింది లేదు, వారు బతికింది లేదు. 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వము అని అంటున్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది 1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలు. 10 గుంటలు ఉన్న రైతు విషయంలో ఇదే రైతు భరోసా కింద వచ్చేది 3000, నష్టపోయేది 12,000. 30 గుంటల భూమి ఉన్న రైతుకు రైతు భరోసా కింద వచ్చేది 9000 నష్టపోయేది 12000. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24 లక్షల 57,000 మంది ఉన్నారు. ఇందులో ఎక్కువ శాతం దళితులు, గిరిజనులు,బీసీలు మాత్రమే ఉన్నారు. దళిత గిరిజన బీసీ రైతుల కడుపు కొట్టడమేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా?కోటిమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు.



వచ్చాయి? కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే పది లక్షల మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారు. 90 శాతం ఎగ్గొడుతున్నారు. రకరకాల కారణాలతో కోతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మెడ మీద తలకాయ ఉన్నవాళ్లు చేసే పనా ఇది? పొద్దున లేస్తే మట్టిపనికి వెళ్లే 90 లక్షల మంది రైతు కూలీలకు పథకం ఎగ్గొట్టడం దుర్మార్గం. పథకం అమలు చేసే సత్తా లేనప్పుడు తప్పు చేశామని ఒప్పుకోవాలి.

చివరికి వ్యవసాయ కూలీలను కూడా మోసం చేశారు. కష్టపడి చెమటోడ్చి బతికే వ్యవసాయ కూలీలను మోసం చేయడం దుర్మార్గం. రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రామ సభల్లో రైతుకూలీలు ప్రభుత్వంపై తిరగబడతారు అని హెచ్చరిస్తున్నాం. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గోబెల్స్ ను మించిపోతున్నారు.. అప్పుల విషయంలో అబద్ధాలు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పు కేవలం నాలుగు లక్షల 17వేల కోట్లు మాత్రమే. నిన్న నాగర్ కర్నూల్ లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కాలేదు అని, ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు అని అబద్ధాలు మాట్లాడాడు. నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాలో 4000 కోట్లు ఖర్చుపెట్టి ఆరు లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లు అందించాం. ఒక ఎకరానికి నీళ్లు ఇవ్వలేదు అని అంటే ఆరున్నర లక్షల ఎకరాలు నీళ్లు అందుతున్న రైతులు ఏమనుకోవాలి భట్టి ?మీ హయాంలో పడావు బడ్డ భూములకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిళ్ల లిఫ్ట్ పెట్టి 40,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.చెక్ డ్యాములు, చెరువులు బాగు చేసి నెట్టెంపాడు,బీమా కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేసి ఆరున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం.మీ విశ్వసనీయత మీరే తగ్గించుకున్న వారు అవుతారు భట్టి . ప్రజల్లో గౌరవం కోల్పోతారు. బహిరంగ చర్చకు సిద్ధం. ఎక్కడికి రమ్మంటారో చెప్పండి. మధిరకు రమ్మంటారా,సెక్రటేరియట్ కి రమ్మంటారా? మీ ప్రగతి భవన్ కి రమ్మంటారా? ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు, ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారు కదా లెక్కలతో సహా నేను వస్తా మీరు సిద్ధమ?

## దేవయాంజాల్ కైట్ పెస్టివెల్‌ను ప్రారంభించిన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్









**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** సంక్రాంతి సంబరాలలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పిసరి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజక వర్రాగం లోని దేవయాంజాల్ లో నిర్విస్తున్నా కైట్ ఫెస్టివల్ కార్యక్రమనికి ముఖ్య అతిధి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గార్లు వచ్చిన సందర్భంగా పుష్ప గుచ్చం అందజేశారు. స్వాగతం పలికి కార్యక్రమం లో పాల్గొని కైట్స్ ఏగరవేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమం లో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ ,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మారేమ్మ తల్లిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్



**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** సంక్రాతి కనుమ పండుగ సందర్భంగా నిజాంపేట్ చాకరి మారెమ్మ తల్లి దేవాలయంలో నిజాంపేట్ రజక సంగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన విశేష పూజాలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ రజిత రవికాంత్ గార్లు ముఖ్య అతిధులుగా పాల్గొని పూజలు నిర్వహించారు

## మట్టికి షాన్ భారత వ్యవసాయ విప్లవానికి అగ్రి ఫెలోషిప్ విప్లవం కార్యక్రమం

### పాల్గొన్న టిపిసిసి రాష్ట ప్రధాన కార్యదర్శి : సొంటిరెడ్డి పున్నారెడ్డి, రైతులకు చెక్కుల అందజేత

**కుత్బుల్లాపూర్- జనవరి 15:(నవభూమి ప్రతినిధి)-** మట్టి కి షాన్ కార్యక్రమం హైదరాబాద్‌లోని శుభం హోటల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రైతులను సత్కారానికి తుది ఎంపిక అగ్రి ఫెలోషిప్ విప్లవం ప్రారంభం జరిగింది, 2047 నాటికి భారతదేశాన్ని సుస్థిర వ్యవసాయంలో గ్లోబల్ లీడర్ గా మలచే దిశగా ముందడుగు.ఈ ఉత్సవం 100 అగ్రి ఫెలో మెంబర్లను గుర్తించి శిక్షణ ఇవ్వడానికి, 100 మోడల్ క్లస్టర్లను స్థాపించడానికి ఈ ఫెలోస్ 100 దేశాల్లో పెట్టుబడిదారులుగా, సుస్థిర వ్యవసాయ దూతలుగా మారడానికి వీలుకల్పించే లక్ష్యంతో రూపొందించబడింది. ఇది వీ హీల్ ది ఎర్త్ ప్రాజెక్ట్ మరియు సొసైటీ పరిధిలో సాగుతుంది.ఈ కార్యక్రమంలో ప్రముఖులు, రైతులు మద్దతుదారులు పాల్గొన్నారు:శ్రేయాస్ పాల్, సిఇఓఎవి సోలివేషన్ ,మిసెస్. నిర్మల పాల్, యోహాన్ .డా. వివేక్, సిఇఓ, కిసాన్ పరివార్ఇండస్ట్రీ లిమిటెడ్,అచ్చు తరావు, స్థాపకుడుఛైర్మన్ ఇస్తాం సోసైటి ,మిసెస్ తనుశ్రీ దాస్ గుప్తా, బ్రాండ్ అంబాసడర్,. ఇస్తాం సోసైటి,లవన్ కుమార్,కార్యక్రమంలో సత్కరించబడిన రైతులురూపని రమేశ్ నల్గొండ
పి. వేణు మెడ్చల్వ్సస్సెన్ అడోని, కర్నూలు జిల్లాఆపూరి జానీనల్గొంత్రిపాటి మిర్యాలగూడశివరాత్రి యాదయ్య పెరపల్ల.మా ఈవెంట్‌కు స్పాన్సర్ చేసిన ఎంవి సోలివేషన్ గిఫ్ట్‌లకు స్పాన్సర్ చేసిన కిసాన్ పరివార్ ఇండస్ట్రీ లిమిటెడ్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు










## నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం విశేష పూజాలు నిర్వహించిన డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ గ్రామ పెద్దలు







**కుత్బుల్లాపూర్ - జనవరి 15:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సంక్రాతి పండుగ సందర్భంగా నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం విశేష పూజాలలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ వైస్ ఛైర్మన్ రాజ్ మోహన్ రెడ్డి గార్ల దంపతులు కుటుంబ సమేతంగా ,శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణముకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు అందించి ప్రత్యేక పూజలు పాల్గొని కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రజలు అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్ , మేకల వెంకటేష్,బొర్రా దేవి చందు ముదిరాజ్,రాజేశ్వరి వెంగయ్య చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు బైండ్ల నగేష్, టేకుల సుధాకర్ రెడ్డి,గ్రామ పెద్దలు, ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు

**కూకట్ పల్లి, జనవరి 15, (నవభూమి ప్రతినిధి) :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ధీనబంధు కాలనీ వాసులు ఎల్లం నాయుడు, కుమార్, లక్ష్మీనారాయణ, సంజీవ రెడ్డి, కిషన్, సంగప్ప లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు సంక్రాంతి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

